# శ్రీ రమణ జ్యోతి

సంపుటి-45 సంచిక - 1 హైదరాబాదు జనవరి, 2025 పేజీలు - 52 రూ. 10/- సంవత్సర చందా : రూ. 100/-

# SRI RAMANA JYOTHI

Vol - 45 Issue - 1 Hyderabad January, 2025 Pages - 52 Rs. 10/- Annual Subscription Rs. 100/-



**BHAGAVAN SRI RAMANA MAHARSHI**



*ARUNACHALA HILL* (అరుణాచల గిరి)

స్మరణమా త్రముననె పరముక్తి ఫలద । కరుణామృ తజలధి యరుణాచ లమిది ॥

శ్రీ రమణ జ్యోతి
జనవరి 2025
ఈ సంచికలో ...

Sri Ramana Jyothi
January 2025
IN THIS ISSUE ...

## *Wishing readers a very happy, blessed and fulfilling New year, 2025.*

| | | | |
|---|---|---|---|
| **1.** | **డా॥ కే.యస్. గారి 125వ ప్రవచనం** | డా॥ వి. రామదాస్ మూర్తి | 3 |
| **2** | **రమణ సద్గురు జి.ఎల్.ఎన్.** | సరోజా ప్రసాద్ | 9 |
| **3.** | **రమణుల జీవితంలోని కొన్ని సన్నివేశాలు: బి.వి. నరసింహస్వామి** | శ్రీ రవికృష్ణ శర్మ | 12 |
| **4.** | **భగవాన్ సజీవ సత్సంగం** | వి. రమేష్ బాబు | 19 |
| **5.** | **శ్రీ భగవాన్ నా జీవితంలోకి ఎలా ప్రవేశించారు?** | శ్రీ తాడిమేటి సత్యనారాయణ | 27 |
| 6. | Give to the Poor | Dr K Subrahmanian | 30 |
| 7. | Ashtavakra Gita 32 | V Krithivasan | 40 |
| 8. | Padma Venkataraman | Sneha Choudhury | 4 |
| 9. | Sharing Fruit | K K Nambiar | 50 |

**Events in Sri Ramana Kendram in January 2025**

1. Satsang - Every Sunday - 9.00 - 10.45 a.m.
2. 11th - Dr. KS 27th (annual) Remembrance Day. The programme will be observed in the Kendram from 6.00 p.m. to 7.30 p.m.
3. 14th - Punarvasu Satsang
4. 3rd Sunday - Meditation - 9.00 - 10.45 a.m.

(పాఠకులు దయచేసి తమ ఫోన్ నంబరు,e- మెయిల్ అడ్రెస్, శ్రీ రమణకేంద్రం ఆఫీసుకు వెంటనే ఫోన్ చేసి తెలియజేయగలరు)

(Readers are requested to kindly intimate the Sri Ramana Kendram Office, their Phone Number and e-mail address)

© Copyrights of all the material used from Sri Ramanasramam publications in Sri Ramana Jyothi either in excerpted form, translated form or serialised form totally belong to Sri Ramanasramam, Tiruvannamalai.

**శ్రీ రమణజ్యోతి వ్యవస్థాపకులు: కీ॥శే॥ డా॥ కె. సుబ్రహ్మణియన్**
**(వ్యవస్థాపక అధ్యక్షులు, శ్రీరమణకేంద్రం)**

# సమస్య పరిష్కారం

డా॥ కే.యస్. గారి 125వ ప్రవచనం

అనువాదం: డా॥ వి. రామదాస్ మూర్తి

ఈ రోజు ఎంతో పవిత్రమైనది. అరుణాచలం గిరిపై దీపాన్ని వెలిగించే రోజు. మనలోనే దీపాన్ని చూడవచ్చునని శ్రీ భగవాన్ అంటారు. ఇదేదో బాహ్యమైనది కాదు. మనం బాహ్యమునందు చూచేది ఒక చిహ్నం మాత్రమే. మనస్సు హృదయంలో లీనమై నప్పుడు మీరు ఒక అద్భుతమైన జ్యోతిని లోపలే అనుభవిస్తారు. అదే జ్యోతిని అరుణాచల గిరిపై చూస్తాము. అహంకారం హృదయంలో కలిసిపోయినప్పుడు, మన అహం (నేను) పూర్తిగా నశిస్తుంది. మన వ్యక్తిత్వ భావన మాయమవుతుంది. అహం లేనప్పుడు మనము ప్రకాశవంతమైన జ్యోతి అవుతాము. జ్ఞాన స్వరూపులమే అవుతాము.

**నిర్మమో నిరహంకారః సశాంతిమధిగచ్ఛతి.**

శ్రీకృష్ణుడు నేను, నాది అన్న భావనలేనివాడు స్థితప్రజ్ఞుడు అన్నాడు. అటువంటివాడు సర్వాంతర్యామి అవుతాడు. శ్రీకృష్ణుడు "మీ బరువు బాధ్యతలన్నీ నామీద వేయండి" అన్నాడు. భగవాన్ కూడా మీ బాధ్యతలను భగవంతుడి మీద ఉంచండి అన్నారు. దీనిని నమ్మడం మనకు కష్టమనిపిస్తుంది. జరుగుతున్నవి అన్నీ మనం చేస్తున్నందువల్లేనని భావిస్తాము. మన పనులు మనం చేయాల్సిందేగాని ఆ కర్మల ఫలాన్ని భగవంతుడు ఇవ్వవలసిందే!

మన కోరికలు కొన్ని ఫలిస్తాయి, మరికొన్ని ఫలించవు. అది భగవంతుని నిర్ణయం.

**ఉత్తమ ప్రార్థన**

ఈ పవిత్రమైన "దీపం" రోజున, అన్నిటికంటే ఉత్తమమైన ప్రార్థన శరణాగతి రూపంలోనే ఉన్నది. అంటే భగవంతుడికి పూర్తిగా శరణు పొందడం. అలాగ చేసినప్పుడు, ఆయన కృప, కరుణలతో మనల్ని ఏమీ వాంఛించనివారిగా తయారుచేస్తాడు. మనకు ఏది అవసరమో దానిని ప్రసాదిస్తాడు. యథార్థంగా అక్కరలేనివాటిని పట్టించుకోడు. జీవితంలో వెనుదిరిగి ఆలోచిస్తే ఎన్నింటినో అదృష్టవశాత్తు పొందామని తెలుసుకుంటాము. వాటిలో మనం కోరనివి ఎన్నో ఉంటాయి. అవి భగవంతుని కృప వల్ల లభించినవే.

సమస్యలు జీవితంలో అందరికీ ఉంటాయి. కానీ భగవంతుడు ప్రసాదించేది, ముఖ్యంగా, మన కార్యక్రమాల మధ్యలో కూడా అసాధారణమైన శాంతి. ఏదేమైనా మన కర్తవ్యాలను మనం నిర్వర్తించాలి. కానీ నా గొప్పతనంవల్లనే భగవంతుడు వాటిని ఇచ్చాడని భావించడం పొరబాటు. నమ్రతతో శరణుజొచ్చితే సత్ఫలితాలు కలుగుతాయి. ఆ భావనతో ఉన్నప్పుడు విజయాలకు అతిగా సంతోషించడంగానీ, ఆశించినది లభించకపోతే, దుఃఖ పడడంగానీ జరగదు. భగవంతుడు మన సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొనే శక్తిని ఇస్తాడు. దానిని మానవమాత్రులెవరూ చేయలేరు.

## హైదరాబాదులో శ్రీ రమణకేంద్రం ఆవిర్భావన

ఈ కేంద్రం 1979లో ప్రారంభించబడింది. అప్పటినుండీ ఎందరో భక్తులు మనకు స్వంత భవనం ఉండాలన్న కోరికను వెలిబుచ్చారు. మనం దానికోసం అడగవలసిన పనిలేదనీ భగవాన్ తలచుకుంటే అది జరుగుతుందనీ అంటూ వచ్చాను. చాలామంది అలాగ జరగదనీ, మనం అడగకపోతే అది లభించదనీ అన్నారు. నేను మాత్రం సత్సంగం చేసుకొనడం ముఖ్యంకానీ, కట్టడం ముఖ్యం కాదనీ అనేవాడిని. ప్రస్తుతం సత్సంగం జరుపుకునేందుకు ఒకచోటు ఉన్నది. వారం వారం ఇక్కడ కార్యక్రమం జరుగుతోంది కదా, అని భావించేవాడిని.

దాదాపు ఎనిమిది ఏళ్ళ క్రిందట శ్రీ బలరామరెడ్డిగారు నాకు సుమారు ముప్ఫైవేల రూపాయలు ఇచ్చి, నా వద్ద ఉంచుకో మన్నారు. “భవనం కట్టాల్సిన సమయం ఎప్పుడో వస్తుంది. దీనిని అప్పుడు వాడుకొనవచ్చు” అని వారు నాతో అన్నారు. అప్పటికీ నాకు ఒక భవనం గురించిన ఆలోచన రాలేదు. వారే మళ్ళీ మూడేళ్ళ క్రితం కేంద్రం కోసం ఒక భవనం అవసరమనీ, తమ దగ్గర ఎన్నో గ్రంథాలు, భగవాన్ అరుదైన ఫోటోలున్నాయనీ వాటిని హైద్రాబాదు రమణ కేంద్రానికి కానుకగా ఇస్తాననీ అన్నారు. రెడ్డిగారు గొప్ప రమణ భక్తులు. మళ్ళీ ఒకసారి మన కేంద్రానికి ఒక భవనం అవసరమని చెప్పారు. కానీ ఆ విషయం గురించి నేను ఏమి చేయలేదు.

**అడగకనే అందిన సాయం**

శ్రీకృష్ణుడు, మన పూర్వీక ఋషులు, మునులు, అలాగే రమణ భగవాన్ కూడా చెప్పినవన్నీ నూటికి నూరుపాళ్ళు యథార్థం. అవి ఏదో ఉత్ప్రేక్షతో అన్నవి కావు. కేంద్రంలో ఒక రోజు నేను మాట్లాడడం పూర్తి అయిన తర్వాత ఎవరోవచ్చి నన్ను ఒకసారి బయటకు రమ్మన్నారు. బయట ఇద్దరు వ్యక్తులు కాచుకొని ఉన్నారు. అందులో ఒకరు ఐ.ఏ.ఎస్. అధికారి. ఆ రోజు వారు కేంద్రానికి రావడం జరిగింది. నేను బయటకు వచ్చినప్పుడు తనను పరిచయం చేసుకున్నారు. ''మీరు ఇక్కడ ప్రతి ఆదివారం సత్సంగం జరుపు కుంటారని తెలిసింది. కానీ మీకు స్వంత భవనం లేదా'' అన్నారు. ''అవును, మాకు భవనం లేదు, అదీ నావల్లనే. మాకు అది అవసరం లేదనుకుంటాను'' అని నేను అంటే, అతను ''మీకు ఒక భవనం తప్పక కావాలి. మీరు కొద్దిగా ప్రయత్నించి ఎక్కడైనా ఒక ప్రభుత్వ స్థలం చూసి, రమణ కేంద్రం కార్యక్రమాలకు ఉపయోగపడుతుందని అనుకుంటే ఒక అప్లికేషన్ పంపండి'' అని జవాబు ఇచ్చారు. నేను ఎంతో ఆశ్చర్యపోయాను. ఆ పెద్దమనిషిని నేను అంతకుముందు ఎప్పుడూ చూడలేదు. నాకు ఏమీ తెలుపకుండానే వచ్చారు. భూమి కోసం అర్జీ పెట్టమంటున్నారు. నేను అప్పటి వరకు ఆ ప్రయత్నాన్ని ఆపుకుంటూ వచ్చాను. ఇప్పుడు దానికి సమయం ఆసన్నమైందని అనిపించింది. భగవాన్ అది జరగాలని ఎవరినో పంపారు. వచ్చిన మరో వ్యక్తి ''అప్లికేషన్ పంపండి, మిగతాది ఎలా చెయ్యాలో చెబుతారు. మీరు స్వయంగా ఎక్కడికీ రానక్కరలేదు'' అని చెప్పారు.

ఆ తరువాత ఏమి జరిగిందో మీకు తెలుసు. చాలా మందితో మాట్లాడి, తహసీల్దారు, కలెక్టరులకు, ఇంకా ఎందరికో అర్జీని పంపడం జరిగింది. అంతలో ఎన్నికల సమయం వచ్చింది. ఆలస్యం అయ్యింది. తరువాత ఎందరో పలు ప్రయత్నాలు చేశారు. ఆఖరికి మన అప్లికేషన్‌కు మంత్రిమండలి అంగీకారం తెలిపింది.

**మంచిదేదో ఆయనకు తెలుసు**

ఇదంతా ఎందుకు చెప్పానంటే, మనకు తెలియని ఒక అపరిచిత వ్యక్తి వచ్చి, రమణ కేంద్రానికి ఒక స్థలం ఉండాలని అప్లికేషన్ పెట్టమన్నారు. అతను కేంద్రానికి వచ్చిన వ్యక్తికాదు, ఆ తరువాత రాలేదు కూడా. ఆ ఒక్కరోజే వచ్చి ఆ సలహా ఇచ్చి వెళ్లారు. మనకు ఏది మంచిదో భగవంతునికి తెలుసు. ఇక్కడ ఉన్న మీ అందరికీ నేను చెప్పదలచుకున్నది ఏమంటే, ప్రయత్నం చేయడం మనవంతు. అది సఫలం అవుతుందా లేదా అని చింతించ నవసరం లేదు.

సమస్యలు వేరు, వేరు రకాలుగా ఉండవచ్చు. మానవులుగా మనం, భగవంతుడు మమ్మల్ని ఎందుకు ఇలాగ పరీక్షిస్తున్నాడని అనుకుంటాము. మనం ఎన్నో పుస్తకాలు చదువవచ్చు. ఎందరినో సంప్రదించవచ్చు. కానీ వారి వివరణ మనకు తృప్తినివ్వదు. జరిగేది ప్రారబ్ధం వల్లనేనని చెబితే అది మన సమస్యకు పరిష్కారం కాదు. అలాంటి సమయంలో భగవంతుడిని తలచుకొనేందుకు కూడా ఆయన కృప ఉండాలి. అప్పుడు కనీసం తాత్కాలికంగానైనా సరే

మనకు శాంతి లభిస్తుంది. అనుకోకుండా ఎవరో రావడం వల్ల వాళ్ళ ద్వారా మనకు ఊరట లభిస్తుంది. భగవంతుడు మనల్ని ఎప్పుడూ అలాగ వదిలిపెట్టడు. కానీ ఆయన శరణుజొచ్చడం ముఖ్యం.

చివరికి సమస్యల పరిష్కారం జరిగితీరుతుంది. అది భగవంతుని ప్రేమ, కరుణ వల్లనే జరుగుతుంది. ఇంట్లో పిల్లలను సంతోషపెట్టడానికి మనం ఏమైనా చేస్తాము. ఆఖరికి చిన్న మనవడు వీపు మీద ఎక్కి "నీవు గాడిదవు, పరిగెత్తు" అని అంటే కూడా పట్టించుకోము. అదే ఇతరుల పిల్లలు అలాగ చేయమంటే చేయము. వీటిలో ప్రేమ ముఖ్యం.

ఈ పవిత్రమైన రోజున, తన కరుణ, కృపలతో మన సమస్యలను అన్నింటినీ పరిష్కరించమని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. తనను నిత్యమూ గుర్తుంచుకునేలాగా మనల్ని మార్చమని కోరుతున్నాను. పరిపూర్ణ శరణాగత భావాన్ని కలిగి ఉండడం కష్టమే. దానిని భగవంతుడే ప్రసాదించాలి.

******

**శ్రీ రమణ జ్యోతి జీవిత చందాదారులకు మరియు వార్షిక చందాదారులకు గమనిక**

చందాదారులు తమ అడ్రెస్ మరియు ఫోన్ నంబర్ల మార్పులను దయచేసి శ్రీ రమణ కేంద్రం ఆఫీసులో తెలియజేయగలరు. ఫోన్ నంబర్లతో బాటు తమ ప్రస్తుత మెయిల్ ఐడి లను కూడా పొందుపరచగలరు. జీవిత చందా 15 సంవత్సరములు మాత్రమే చెల్లుతుందని చందాదారులు గమనించాలి. శ్రీ రమణ జ్యోతి మాసపత్రిక క్రమముగా సమయానికి అందడానికి ఈ సమాచారము సహాయపడుతుంది. భక్తులు సహకరించగలరు.

# రమణ సద్గురు
# జి.ఎల్.ఎన్.

**శ్రీ రమణాశ్రమ ప్రచురణ** Fragrant Petals **లోని 8వ వ్యాసానికి స్వేచ్ఛానువాదం**

**సరోజా ప్రసాద్**

“ప్రభూ! నీ వైభవాన్ని ప్రస్తుతించమని నన్నెవరైనా అడిగితే, నన్ను అవనత శిరస్కుడను, నిశ్చలుడిని చేస్తావు కదా!” అన్నారు అరుణాచలం గురించి భగవాన్. అలాగే, భగవాన్ శ్రీ రమణుల గురించి వ్రాయబోతే, నా మనస్సు కూడా నిశ్చలమైపోతుంది.

అరుణాచల రమణులెవరు? అంటే సమాధానం భగవానే “హృదయ కుహరమధ్యంలో పరమాత్మ శుద్ధ చైతన్యంగా ప్రకాశిస్తూ ఉంటాడు. అరుణాచలమన్నా, రమణులు అన్నా అదే” అని.

ఒకసారి మా స్వగ్రామానికి వెళ్లేందుకు భగవాన్ అనుమతి కోరడానికి వెళ్లాను. అప్పుడు వారు అడిగారు, “ఈ ఉదయం వచ్చిన ఉత్తరాలు చూశావా? ఎవరో భక్తుడు వ్రాశాడు - అరుణాచల రమణులు అంతటా ఉన్నారు కదా! అనే భావన కారణంగా ఇక్కడికి రావాలని ఆరాటం కలిగినప్పుడల్లా ప్రయాణం చేస్తున్నాడట.”

దానికి జవాబుగా సవినయంగా ఇలా అన్నాను. “భగవాన్, ఈ శరీరంలో నేను మీ దివ్య స్వరూపంతో మిమ్మల్ని నా గురువుగా, దైవంగా పరిగణిస్తున్నాను. ఒక పర్యాయం మీ దర్శనం కలిగాక నాకుగాని, మరేవరికైనా గాని, ఆ మోహము నుంచి, పారవశ్యము నుంచి, భక్తి నుంచి బయటపడేది కష్టము”.

ఆ సమయంలో, నేను, ఆశ్రమం తరపున ఉత్తర ప్రత్యుత్తరాలు చూస్తుండేవాడిని. ఇందాక భగవాన్ ప్రస్తావించిన జాబుకు జవాబు వ్రాసి వారికి చూపించి, వారు ఆమోదించాక దాన్ని పోస్ట్ చేశాను. ఈ ఉత్తరం గురించి వారన్న మాటలే నాకు చివరి ఉపదేశమైంది. ఎందుకంటే, నేను మళ్ళీ వారిని చూడలేకపోయాను.

ఆత్మసాక్షాత్కారం అనే గ్రంథాన్ని భగవాన్ తమిళంలోకి అనువదించారు. ''ఈశ్వరుడు తన కుమారుడైన గుహునికి బోధించిన ఆత్మసాక్షాత్కారాన్ని, అదే పరమేశ్వరుడు, నాలోని అంతర్యామి, ఇప్పుడు తమిళంలో అందిస్తున్నాడు'' అని.

భగవాన్ మహిమ నిత్యము, శాశ్వతము మరియు అన్ని సిద్ధులకు అతీతము. సిద్ధి అనేది క్షణికమే కాని, భగవాన్ ప్రసాదించే స్వస్థత మాత్రం శాశ్వతము. తమ నిజ స్వరూపాన్ని తెలియలేక, భగవాన్ శరణుజొచ్చేవారి హృదయాలలో మోక్ష వాంఛ కలుగుతుంది. 'నేనెవరు?' అనే ఆత్మవిచారణతో మనస్సు అంతర్ముఖమై ఆత్మసాక్షాత్కారానికి దోహదం చేస్తుంది.

దక్షిణామూర్తి వలె, భగవాన్ ఉపదేశం కూడా ప్రధానంగా మౌనమే. వారి చుట్టూ కూర్చునేవారికి, అలౌకిక ఆనందానుభూతి కలిగేది. ఆ మౌనంలోనే, భక్తుల సంశయాలు, సందేహాలు నివృత్తి కావడమో, వారి ప్రశ్నలకు సమాధానాలు లభించడమో జరిగేది. ఈ మౌనం క్రియాశీలకమైనది, శాశ్వతమైనది మరియు సహజంగా విశ్వవ్యాపకమైనది. ఆ మౌనం విశ్వ వ్యాపకమైనప్పటికీ, భగవాన్ వసించిన రమణాశ్రమంలో కేంద్రీకృతమైనదనడం అతిశయోక్తి కానేరదు.

శ్రీ రమణుల అనుగ్రహం అనవరతము భక్తులపై ప్రసరించేది. అయితే, అది నిగూఢముగా, పరిపరి విధాలుగా ఉండేది. Collected Works పుస్తకంలో, భగవాన్ అనుగ్రహ భాషణలను చూడవచ్చు. ఇదంతా మెదడుకు మేత అనుకోవచ్చుగాని, మనస్సును అంతర్ముఖం చేసి 'నేనెవరు?' అని విచారించినట్లైతే, భగవాన్ నిరంతరం మనకు తోడునీడగా, మనల్ని నిరంతరమూ గమనిస్తూ, మన హృదయంలోనే కొలువై ఉన్నారని గ్రహిస్తాము. తమ అపార కరుణతో, మనల్ని దరి చేరుస్తారు. తమ పూర్వ భక్తులకు మరియు శరీరంలో ఉండగా ఎన్నడూ దర్శించని వారికి కూడా, ఒక్కొక్కసారి, వారి స్వప్నంలో దర్శనమిచ్చి అనుగ్రహిస్తారు మరియు స్ఫూర్తిని నింపుతారు.

అక్షరమణమాలలో భగవాన్ **"పేరు తలపగనే పట్టి లాగితివి నీ మహిమ కనుదురెవరరుణాచలా"** అన్నారు. దీనిని గుర్తుచేస్తూ "భగవాన్, కేవలం అరుణాచలం అనే తలపు, మిమ్మల్ని ఇక్కడకు తీసుకు వచ్చింది. అయితే, మీరు మమ్మల్ని ఇక్కడికి ఆకర్షించి, మా అహాన్ని పటాపంచలు చేయడం ఇంకా అద్భుతం కదా!" అన్నానొకసారి. కరుణాపూరితమైన మందస్మితమే వారి సమాధాన మయింది. భగవాన్ కరుణా సముద్రులు. వారి అనుగ్రహానికి అవధి లేదు. మన తప్పులు ఎంచకుండా, మనకు సదా మార్గదర్శనం చేస్తారు వారు. మనం నిరాశా నిస్పృహలతో మునిగిపోయినప్పుడు, మనలో ఆశ చిగురింపజేసి గమ్యం వైపు చేయి పట్టి నడిపిస్తారు. పట్టు విడవకుండా, వారి పట్ల విశ్వాసం సడలకుండా చూసు కోవడమే మన కర్తవ్యం.

# రమణుల జీవితంలోని కొన్ని సన్నివేశాలు
## బి.వి. నరసింహస్వామి

**శ్రీ రమణాశ్రమ ప్రచురణ** Surpassing Love and Grace **లోని వ్యాసానికి స్వేచ్ఛానువాదం**

**అనువాదకులు: శ్రీ రవికృష్ణ శర్మ**

జూన్ 29, 1929వ సంవత్సరం.

ఆ సాయంకాలం వాతావరణం ప్రశాంతంగా ఉన్నా, ఆకాశమంతా మబ్బు పట్టి ఉన్నది. మధ్య మధ్యలో చిరుజల్లులు పడటం వలన వాతావరణం కొంత చల్లగా ఉన్నది. అందువల్ల ఆశ్రమం కిటికీలు మూసి ఉంచారు. మహర్షి యథాప్రకారం తమ సోఫాలో కూర్చొని వున్నారు. శ్రీ ఏ.ఎస్.కే, కడలూరు సబ్ జడ్జి వారితోపాటు ఇంకొక ఇద్దరు పెద్ద వయస్సు కలిగిన స్త్రీలు, ఏ.ఎస్.కే. అత్తగారు, వారి మేనల్లుడు, రఘుపతి శాస్త్రి గారు, కడలూరు ప్లీడరు మహర్షిని దర్శించటానికి వచ్చారు. అక్కడ కూర్చున్న వాళ్ళలో కొంత మంది ఆశ్రమంలోనే నివసించేవారు, మరికొంతమంది ప్రతిదినము భగవాన్‌ను దర్శించుకొని వెళ్ళే ఏడుగురు లేదా ఎనిమిది మంది భక్తులు, నిరంజనానంద స్వామి (చిన్న స్వామి), ఎచ్చమ్మాళ్, గణపతిభట్, విశ్వనాథ అయ్యరు, మురుగనార్ మరియు మాధవన్ ఉన్నారు.

అప్పుడు సమయం సాయంత్రం 6.00 గంటలు. ముఖ్యంగా కడలూరు నుండి వచ్చిన సందర్శకులకు, భగవాన్‌కు మధ్య సంభాషణలు జరుగుతున్నాయి. ఏ.ఎస్.కే. గారు చర్చను ఈ విధంగా మొదలుపెట్టారు.

**ఏ.ఎస్.కే** : అస్తిత్వం లేని ఈ దృశ్యమాన ప్రపంచం నుండి ఎన్నటికీ నశించని దానిని సాక్షాత్కరింప చేసుకునే శక్తి సత్ - అసత్ విచారణకు ఉన్నదా?

**భగవాన్** : అందరూ చెప్పిన విధంగా, అలాగే సత్యాన్ని తెలుసుకోవాలని తీవ్రంగా ప్రయత్నించి, తెలుసుకున్న నిజాయితీపరులైన సాధకులు చెప్పేదేమిటంటే బ్రహ్మనిష్ఠుడు మాత్రమే, మనకు సత్యాన్ని/సద్వస్తువును అవగతం చేసి, సాక్షాత్కరింప జేస్తాడు. ఆ సద్వస్తువు మనలోనే ఉన్నదని, మనము అదే అయివున్నాము అనే సత్యాన్ని మనచేత గుర్తింపజేస్తాడు. అంతేకాని, మనము సత్యము గురించి ఎంత వివేచన (శూల శోధన) చేసినా, దానివల్ల మహా అయితే ఒక్క అడుగు ముందుకు వేసి ప్రపంచాన్ని త్యజించి, ఈ కనిపిస్తున్నదంతా మనలో అలజడిని సృష్టించే ఒక ఆభాస అని అనుకొని వాటన్నింటినీ త్యజించి ఎప్పటికీ ఉండే సత్యమును మాత్రమే పట్టుకొని ఉంటాము.

**ఏ.ఎస్.కే** : ఆత్మ సామ్రాజ్యాన్ని పొందటానికి, మనకు ఈశ్వర ప్రసాదం ఆవశ్యకమా లేక ఒక వ్యక్తి నిజాయితీతో, సత్యాన్ని తెలుసుకోవాలని చేసే తీవ్రమైన సాధన ద్వారా పునరావృత్తి రహిత శివ సాయుజ్య ముక్తిని పొంది ఎప్పటికీ తిరిగి రానటువంటి స్థితిని పొందవచ్చా?

అప్పుడు మహర్షి, అక్కడ ఉన్న వారందరూ మాటలతో వర్ణించలేని ఒక గొప్ప అనుభూతికి లోనయ్యేలా మందహాసం చేసి ఈ విధంగా అన్నారు. మనము ఆత్మ సాక్షాత్కారం పొందటంలో ఈశ్వర

ప్రసాదం అత్యావశ్యకము. ఈశ్వర ప్రసాదము మనకు భగవంతుడిని సాక్షాత్కరింప జేస్తుంది. కాని, తీవ్రమైన ఇచ్ఛ కలిగి ఉండి నిరంతరాయంగా సత్యాన్ని తెలుసుకోవాలని ప్రయత్నం చేసే నిజమైన భక్తులు లేదా యోగులు మాత్రమే ఈశ్వర ప్రసాదాన్ని పొందుతారు.

ఈ చర్చ తరువాత రఘుపతి శాస్త్రి గారు, మనిషిలో కల షట్చక్రాలను గురించి భగవాన్‌తో సంభాషించారు. వారు భగవాన్‌ను ఈ విధంగా అడిగారు.

**రఘుపతి శాస్త్రి:** శాస్త్రాలు మనిషిలోని ఆరు యోగ కేంద్రాలను గురించి సూచించాయి. కాని జీవుడు హృదయంలో నిలిచి ఉంటాడు అని కదా అంటారు. అది అలా కాదా?

**మహర్షి:** అవును నిజమే. జీవుడు సుషుప్తిలో ఉన్నప్పుడు హృదయంలోను, మెలకువలో ఉన్నప్పుడు మెదడు యందు ఉంటాడు. ఈ హృదయం నాలుగు కవాటాలు కలిగి రక్తమును ప్రసరింప చేసే ఒక మాంసపు ముద్దే కానక్కర లేదు. ఈ విషయం గురించి (హృదయం గురించి) మద్దతుగా కొన్ని గ్రంథాలలో వివరించటమైనది. ఇది ఒక కమలం మొగ్గ ఎలా ఉంటుందో ఆ విధంగా ఉంటుంది. అది నాభికి ఎగువగా రెండు రొమ్ములకు మధ్యలో ఎక్కడైతే రక్తపు నాళాలు అంతమౌతాయో అక్కడ ఉంటుందని కొన్ని గ్రంథాలలో నిర్ధారించటమైనది. ఉన్నది నలుబది అనుబంధంలోని 18వ శ్లోకం దీనిని గురించి వివరిస్తుంది. కాని హృదయం అంటే చాలామంది అభిప్రాయం ఏమిటంటే అది

ఒక నాడీ సమూహం లేదా నాడుల యొక్క కేంద్రం అని. ఎవరి అభిప్రాయం ఎలా ఉన్నా మనకు దానితో సంబంధం లేదు. మన మున్నాము అనేది మనందరికీ నిర్ధారితంగా తెలుసు. నేనున్నాను అని మనకు ఎవరో చెప్పనక్కర్లేదు కదా! నేనున్నాను అనేదానిలో ఎవ్వరికీ ఎటువంటి సందేహం కాని, అనుమానాలు కాని లేవు కదా! దానిని గురించి ఎటువంటి చర్చ అవసరం లేదు కదా! 'నేను' అనేది ఎక్కడ పుడుతున్నదో దానినే హృదయం అని వేదాలు, శాస్త్రాలు సూచిస్తున్నాయి. ఆ 'నేను' అనేది మనము అనుకొనే మాంసపు ముద్ద అయిన హృదయం నుండి ఉద్భవిస్తోందా? కానే కాదు. ఆ నేను అనేది మనలో నుండే, ఎక్కడో మన మధ్య నుండే ఉద్భవిస్తోంది. నిజమైన నేనుకు ఒకస్థానం అంటూ ఏదీ లేదు. అందువల్ల మన శరీరం మొత్తము హృదయం అని చెప్పబడినది. అలాగే ఈ విశ్వం మొత్తము నేనుగానే చూడబడుతోంది. కాని ఒక సాధకుడికి, ఈ విశ్వంలో లేదా శరీరంలో ఖచ్చితంగా ఒక అంగాన్ని/ భాగాన్ని చూపించాలి కనుక హృదయానికి లేదా ఆ నేనుకు పుట్టుక స్థానం శరీరంలో రొమ్ముకు కుడివైపున ఉన్నది అని సూచిస్తారు. కాని సత్యమేమిటంటే, ఆ నేను అంతటా వ్యాపించి ఉన్నది. మనము అది అయి ఉన్నాము. అది తప్ప ఈ విశ్వంలో ఇంకొకటి లేనే లేదు.

**రఘుపతి శాస్త్రి:** అయితే ఆరు యోగ కేంద్రాలు ఆత్మకు స్థానం కావా?

**మహర్షి:** ఆ ఆరు యోగ కేంద్రాలు ఆధ్యాత్మిక సాధకులకు ధ్యానం చేసుకోవటానికి ఆత్మ స్థానాలని చెబుతూ ఉంటారు. ఒక సాధకుడు ఆత్మకు మూలస్థానం మూలాధారమని అనుకొని దానిమీద దృష్టి కేంద్రీకరించి మెల్ల మెల్లగా ఒక ఆధారాన్ని దాటి ఇంకొక ఆధారానికి ఎదుగుతాడు.

**రఘుపతి శాస్త్రి:** ఆ ఆరింటిలో ప్రతి ఒకటి కూడా ఆత్మకు స్థానమే అని ఒకచోట చెప్పబడి ఉన్నది లేదా ఈ ఆరింటిలో ఒకానొక దానియందు వివిధ ముఖాలతో, శాఖలుగా విస్తరించి ఉన్నది అని చెప్పబడినది.

**మహర్షి:** అవును. ఇవన్నీ కూడా ధ్యానము చేసుకోవటానికి ఉద్దేశించబడినవి. వాటన్నింటినీ వివిధ గుర్తులతో సూచించటమైనది.

**రఘుపతి శాస్త్రి:** ఈ ఆధారాలను గుర్తించటంలో రెండు మార్గాలను అనుసరించే వారిలో కొన్ని అభిప్రాయ భేదాలు ఉన్నాయి. శ్రీ జాన్ ఉడ్‌రాఫ్ సూచించిన విధంగా (నేపాలు దేశస్థులు) మూలాధారం తరువాత అనాహతం (హృదయం) వస్తుంది అని అంటారు. ఈ అనాహతం ఆ ఆరు కేంద్రాలలో రెండవది అని వారి అభిప్రాయం.

**మహర్షి:** అవును, అభిప్రాయ భేదాలు ఎన్నో ఉండవచ్చు. కాని ఇక్కడ క్రమానుగతం ఏమిటంటే మొదట మూలాధారం, ఆ తరువాత స్వాధిష్ఠానం, ఆ తరువాత మణిపూరకం, ఆ తరువాత అనాహతం, ఆ తరువాత విశుద్ధి, ఆ తరువాత ఆజ్ఞా చక్రం, ఆ తరువాత అన్నింటికంటే పైన సహస్రార చక్రం ఉంటుంది.

**రఘుపతి శాస్త్రి:** మూలాధారము త్రికోణాకారంగా ఉంటుందని చెపుతారు కదా!

**మహర్షి:** అవును. మూలాధారం త్రికోణాకారంగా ఉంటుందని అనుకోవచ్చు. త్రికోణంగా ఉన్న దాని నుండే నేను అనేది ఉద్భవిస్తోంది అని అనుకొనవచ్చు.

**రఘుపతి శాస్త్రి:** కుండలినీ శక్తి అక్కడ నుండే ఊర్ధ్వంగా ప్రవహిస్తుంది అని అంటారు కదా!

**మహర్షి:** అవును. ఆ ప్రవాహపు శక్తి మనమే. ప్రతి ఆధారం మీద మనం ధ్యానం చేస్తూ ఉంటే ఈ ప్రవాహము మెల్లమెల్లగా ఊర్ధ్వంగా ఎదిగి, మనలో వివిధ రకములైన అద్భుత శక్తులు వృద్ధి చెందుతాయి.

**రఘుపతి శాస్త్రి:** సమాధి స్థితిని పొందటానికి ఈశ్వర ప్రసాదం అత్యావశ్యకం అంటారు కదా! అది నిజమా?

**మహర్షి:** మనము ఈశ్వర స్వరూపమే. మనల్ని మనం ఈశ్వర దృష్టితో చూస్తే, మనకు ఈశ్వర ప్రసాదం లభిస్తుంది. కాబట్టి ఈశ్వరానుభూతి పొందటానికి ఈశ్వర ప్రసాదం అవసరమే. ఆ విధంగా చెప్పి మహర్షి నవ్వడం వలన అక్కడ ఉన్న వారందరూ కూడా నవ్వారు.

**రఘుపతి శాస్త్రి:** ఈశ్వరానుగ్రహం ఉండనే ఉన్నది. కాని ఈశ్వర ప్రసాదం ఈశ్వరానుగ్రహం కంటే వేరైనది కదా?

**మహర్షి:** ఈశ్వరుని గురించి చింతనే ఈశ్వరుని ప్రసాదం. ఈశ్వరుని స్వరూపమే అనుగ్రహం లేదా ప్రసాదం. ఈశ్వరుని

అనుగ్రహం చేతనే ఈశ్వర చింతన జరుగుతుంది లేదా నీవు ఈశ్వరుని గురించి ఆలోచించ గలుగుతావు.

**రఘుపతి శాస్త్రి:** ఈశ్వరానుగ్రహం ఫలితమే గుర్వనుగ్రహం కాదా?

**మహర్షి:** ఈశ్వరానుగ్రహం మరియు గుర్వనుగ్రహంలో నీవు భేదం ఎందుకు చూస్తావు? గురువే ఈశ్వరుడు. గురువుకూ, ఈశ్వరునికీ తేడాలేదు. గురువు కంటే అన్యంగా ఈశ్వరుడు లేడు.

**రఘుపతి శాస్త్రి:** ఎప్పుడైతే మంచి జీవితాన్ని గడుపుతూ, తదేక దృష్టితో ఆత్మ మీద దృష్టి నిలిపి, ధ్యానం చేయాలని ఎంత ప్రయత్నించినా ఎప్పుడూ ధ్యానంలో నిద్రిస్తున్నాను లేదా ధ్యానం చెదిరిపోతుంది. అలాంటప్పుడు ఏం చేయాలి?

**మహర్షి:** సాధన చేయగా, చేయగా ధ్యానంలో నిలకడ కుదురుతుంది. ధ్యానం చెదిరిన ప్రతిసారి నీలో ఒక నిలకడైన భావన కలిగితే, ఆ భావన, నిన్ను దృఢచిత్తుణ్ణి చేసి, నిన్ను ధ్యానంలో కుదురుకునే విధంగా సహకరిస్తుంది. కాలక్రమంలో ప్రతిబంధకాలు మరుగునపడి చివరకు కనుమరుగైపోతాయి. సాధన చేయగా, చేయగా శక్తి నీలో రోజు రోజుకు దృఢపడుతుంది. చివరకు అంతా కుదురుకుంటుంది. ఈ స్థితిని పొందటానికి దృఢ సంకల్పం చాలా ఆవశ్యకము.

******

## అధ్యాయము - 3

# భగవాన్ సజీవ సత్సంగం

**శ్రీ రమణాశ్రమ ప్రచురణ** Bhagavan Ramana The Friend of all Creation **లోని వ్యాసాలకు స్వేచ్ఛానువాదం**

(గత సంచిక తరువాయి) వి. రమేష్ బాబు

ఇంకా రైలు బయలు దేరలేదు. ఇంతలో ఒక 25 సంవత్సరాల వయసున్న యువకుడు అదే కంపార్ట్‌మెంటులో ఎక్కడానికి విశ్వ ప్రయత్నం చేస్తున్నాడు. అతను అతి భారీ శరీరాన్ని మోసుకుంటూ లోపలికి రావడానికి ప్రయత్నిస్తున్నాడు. అతని సేవకుడు ప్లాట్ ఫారం వైపు నుండి తలుపు వద్ద నిలబడి ఆ భారీ కాయాన్ని బలంగా నెట్టుతున్నాడు. ప్లాట్ ఫారం మీద అందరూ ఆ భారీ శరీరాన్ని వింతగా చూస్తున్నారు. అది గమనించి ఆ భారీ వ్యక్తి సిగ్గుపడి పోతున్నాడు.

నేను, పార్థసారథి అతని సంకటస్థితిని మౌనంగా గమనిస్తున్నాము. ఎలాగైతేనేం నానాతంటాలు పడి, అతడు లోపలికి ప్రవేశించి మా ప్రక్కన ఉన్న కూపేలో కూర్చున్నాడు.

రైలు బయలుదేరి కొంతదూరం పయనించిన తరువాత, అతడు మా కూపేలోకి ప్రవేశించాడు. రతీలాల్ ప్రేమచంద్ షా అని తనను తాను పరిచయం చేసుకుని మాట్లాడడం మొదలు పెట్టాడు. శ్రీ రతీలాల్ సౌరాష్ట్ర వైశ్యుడు. గొప్ప ధనవంతుడైన తండ్రికి ఒక్కడే కొడుకు. అతడు గోండాలో పుట్టి పెరిగాడు. ఆయనకు వివాహం జరిగి ఆరు సంవత్సరాలైంది. అతనికి పది సంవత్సరాల

వయసు నుండి శరీరం భారీ ఊబకాయంగా మారిపోయింది. ఇప్పుడు ఇరవై ఐదు సంవత్సరాల వయస్సు వచ్చినా ఆయన శరీరం ప్రత్యేకమైన ఆకృతి లేని ఓ మాంసపు ముద్దగా మారిపోయింది.

ఈ కొవ్వంతా కరిగించి ఒక సాధారణ మానవునిలా ఎలా మారాలీ అనేది ఆయన సమస్య - దుఃఖం.

మార్చి చివరి వారంలో రాత్రివేళ నిదురలో రతీలాల్‌కు ఓ కల వచ్చింది. ఒక సన్న్యాసి నవ్వుతూ చెయ్యి ఊపుతూ పిలుస్తున్నారు. ఆ చిరునవ్వు, ఆ చేయి ఊపుతూ పిలవడం అలా చాలా సేపు కొనసాగుతూనే ఉన్నది. అది రతీలాల్ మానసిక దృష్టిలో స్థిరంగా నిలబడిపోయింది.

రతీలాల్ ఎవరికీ తన కల గురించి ఏమీ చెప్పలేదు. రెండు రోజుల తరువాత రతీలాల్ భార్య ఒక గుజరాతీ పత్రిక చదువు తున్నది. యథాలాపంగా పత్రిక వంక చూచిన రతీలాల్‌కు తన కలలో కనిపించి చిరునవ్వులు చిందిస్తూ పిలిచిన సన్న్యాసి ఫోటో కనబడింది.

ఆ సన్న్యాసి ఎవరో కాదు “భగవాన్ శ్రీరమణ మహర్షి”. రతీలాల్ వెంటనే తండ్రి వద్దకు వెళ్ళి తనకూ తమ కుటుంబానికి చెందిన నమ్మకస్తుడైన నౌకరుకూ, తిరువణ్ణామలై వెళ్ళడానికి ఏర్పాట్లు చేయవలసిదిగా కోరాడు.

ఆయనకు తెలిసిందల్లా గుజరాతీ పత్రికలో భగవాన్ రమణుల గురించి వ్రాసిన వ్యాసం మాత్రమే. కానీ ఆయనకు భగవాన్ దర్శనంతోనే తన బాధ తీరిపోతుందన్న నిశ్చయం కలిగింది. ఆ

చిరునవ్వు, ఆ పిలుపు భగవాన్ పట్ల రతీలాల్‌కు దృఢమైన విశ్వాసాన్ని కలిగించాయి.

పార్థసారథి భగవాన్‌ను చాలా సార్లు దర్శించారు. చాలా పుస్తకాలు చదివారు. ఆ రెండు గంటల ప్రయాణములో రతీలాల్, పార్థసారథి, భగవాన్ గురించే మాట్లాడుకున్నారు. నేను ఆంగ్ల నవల చదువుతున్నాను కానీ వారి సంభాషణను శ్రద్ధగా ఆసక్తితో విన్నాను.

తిరువణాణమలై స్టేషను చేరగానే రతీలాల్ వసతి కొరకు వారి తండ్రి ఏర్పాటు చేసిన స్థానిక వ్యాపారస్థులొకరు వచ్చారు.

నేను, పార్థసారథి ట్రావెలర్స్ బంగళాకు వెళ్ళాము. స్నానాదులు ముగించుకునేటప్పటికి సమయం నాలుగైంది. పార్థసారథికి తెలుసు నేను పూర్తిగా వ్యాపార దృష్టి కలవాడినని. ఒక క్షణం కూడా ఇతర విషయాల కోసం వృథా చేయనని.

పార్థసారథి వచ్చి మార్కెట్‌కు వెళదామా అని అడిగాడు. లేదు పార్థసారథి, ముందు మనం వెళ్ళి భగవాన్ శ్రీరమణుల వారిని దర్శించుకుందాం. తరువాత సమయం ఉంటే అరుణాచలేశ్వర దేవాలయానికి వెళదాం... వ్యాపారాన్ని అలా వేచి ఉండనీ అన్నాను. నా సమాధానానికి పార్థసారథి ఆశ్చర్యచకితుడైనాడు.

నేను, పార్థసారథి ఆశ్రమంలోనికి వెళ్ళేటప్పటికి సమయం ఐదు గంటలైంది. అమ్మ సమాధిని దర్శించుకొని ప్రక్కన ఉన్న వరండా వద్దకు వెళ్ళాము. అప్పటికే సుమారు యాభై మంది అక్కడ కూర్చుని ఉన్నారు. అందులో రతీలాల్, అతనికి ఆతిథ్యమిచ్చిన వ్యక్తి, వారి సేవకుడు ఉన్నారు. భగవాన్ తన సోఫా మీదలేరు.

సందర్శకులు గుసగుస మాట్లాడుకుంటున్నారు. మేము పది నిముషాల పాటు ఎదురుచూచాము. భగవాన్ రాలేదు.

పార్థసారథి కొంత సమయంలో మనం ఆశ్రమగోశాల, ఇతర ప్రదేశాలు చూచి రావచ్చు అన్నాడు. ఇద్దరం బయలుదేరి అంతా చూసి తిరిగి మరోవైపు నుండి వరండా దగ్గరకు వస్తున్నాము. ఇంతలో మాకు ఓ చిన్న పిల్లవాడి గొంతులాగా ఛీ కొంటెవాడా! అని వినబడింది. అక్కడ పిల్లలు ఎవ్వరూ లేరు. అందువలన మేము ఆసక్తిగా చుట్టూ చూశాము. వరండా సమీపంలో ఉన్న చిన్న తోటలోని వంగ, బెండచెట్లు, ఇతర మొక్కల మధ్య నుండి ఆ గొంతు వినబడింది.

మా దృష్టి కేంద్రీకరించి చూడగా ఒక చిన్న మేకపిల్ల, ఓ పిల్ల కోతి, ఒక ఉడత వీటి మధ్య భగవాన్ గొంతుక కూర్చుని ఉన్నారు. పిల్లమేక వారి మోకాళ్ళమీద ఛాతీకి ఆనుకొని వెచ్చగా కూర్చున్నది. వారి కుడి మోకాలి మీద పిల్లకోతి తల వాల్చి ఉన్నది. ఉడుత ఎడమ మోకాలి మీద వాలి వయ్యారాలు పోతున్నది. ఎడమచేతిలో ఒక పేపరు పొట్లం పట్టుకుని భగవాన్, కుడిచేతి వేళ్ళతో ఆ పొట్లం నుండి వేరుశనగ (పల్లి) పప్పులు తీసి ఒకదాని తరువాత ఒకటి మేక, కోతి ఉడుతలకు ఇచ్చి తాను కూడా ఒకటి నోట్లో వేసు కుంటున్నారు.

అయితే మధ్యలో కోతి, ఉడుత వంతుకు వచ్చిన పల్లి పప్పును లాక్కుంది. భగవాన్ ఆ పప్పును వెంటనే లాక్కొని ఉడుత పెదాలకు అందించారు.

వేము నలుగురు మిత్రులు పల్లి పప్పులు తింటూ ఆనందిస్తున్న ఘట్టాన్ని చూచాము. వారు నలుగురు ఒకరి నొకరు తాకుతూ దగ్గరగా ఉండి ఆ సమయంలో గొప్ప ఆనందానుభూతిని పొందుతున్నారు. కోతి, మేక, ఉడుత మరియు భగవాన్ వారి వారి శరీరాల అంతరాలను మరిచిపోయారు. మాకు కూడా వారు శరీరాలను మరిచిపోయిన మంచి స్నేహితులలాగా కనిపించారు.

తొలి చూపులోనే ఆ దృశ్యాన్ని చూచిన నాకు కలిగిన ఆ అనుభూతిని నేను మాటలలో వర్ణించలేను.

ఆ భావాతీతమైన దృష్టి ఒక తటిల్లతలా మెరిసింది. ఆ క్షణంలో అది ఒక ఎఱుక (జ్ఞానము) ఓ బ్రహ్మానందము. అదే సచ్చిదానందము.

పప్పులు పూర్తయ్యాయి. భగవాన్ ఆ కాగితాన్ని పారవేసి, ఒక వృద్ధుడు తన మనవళ్ళతో ఎలా మాట్లాడుతాడో అలాగే ఇక వెళ్ళండి అని లాలనగా చెప్పారు. కోతి, ఉడుత, మేక, మూడూ వెళ్ళిపోయాయి. భగవాన్ లేచి నిలబడ్డారు. పార్థసారథి, నేను హద్దు మీరి ఒక దైవీయ సంఘటనను చూచాము అన్న అపరాధ భావంతో త్వరత్వరగా కదిలి వచ్చాము. కానీ విచారించవలసిన పని లేదు.

ఆ తరువాత నేను, పార్థసారథి వచ్చి మా సీట్లలో కూర్చున్నాము. వారు మా వంక చూచారు అని చెప్పలేము కాని వారి వదనం మావైపు త్రిప్పి ఉన్నది. అంతే!

వారి కన్నులు ఈ భూమి మీద ఉన్న దేని మీద కాక సుదూర తీరంలో ఎక్కడో ఉన్న అతీతమైన దేనినో చూస్తున్నట్లుగా ఉన్నాయి.

ఆ కన్నులు తెరల వలె ఉన్నాయి. కాంతివంతమైన ఈ భౌతిక ప్రపంచాన్ని మూసివేసినట్లు లోపల లోపల ఏదో జ్వలిస్తున్నట్లుగా ఉన్నది. తెరమీద కొన్ని సార్లు జ్వలిత కాంతి కణాలు పేలినట్లు తంతువుల ద్వారా విరజిమ్మినట్లు అనిపిస్తుంది. అవి ఎక్కడ పడతాయో అక్కడ కన్నులు చల్లబడ్డట్లుగా అవుతాయి. పేరుకు పోయిన చెత్తను చీల్చుకుపోయి అంతరంగాన ఉన్న ప్రత్తి వత్తిని వెలిగించినట్లు అనిపించింది.

మంచం మీద దిండుపై ఒత్తిగిలి భగవాన్ తలక్రింద ఎడమ చెయ్యి ఉంచి వాలినట్లు శయనించి ఉన్నారు. మేమంతా క్రింద కూర్చోని వారి వదనాన్ని వీక్షిస్తున్నాము. ఎవ్వరూ మాట్లాడలేదు. ఏ విధమైన శబ్దమూ చేయలేదు. మేము చుట్టూ చూస్తున్నాము.

అది మృత మౌనానికి ముఖాముఖి నిలబడడం కాదు. మా అందరి అంతరంగాలలో ఒక సర్వోన్నత చైతన్యశక్తి కలిగించిన ఒక సజీవ అనుభూతి. ఆ అనుభూతి పేరు భగవాన్ శ్రీ రమణ మహర్షి. కొద్ది క్షణాల క్రిందట నేను చూచిన దృశ్యం ‘‘ఒక కోతి, మేక, ఉడతలతో సమానంగా కూర్చుని పల్లీల పంపిణీ చేసిన, అతి సామాన్య స్థితిని చూచాను. ఇప్పుడు ఎంతో తీవ్రమైన సంచలనం కలిగేలా కదిలించి, కలిగించిన అంతరంగ జ్ఞానం బోధించిన మౌన వైభవం ప్రత్యక్షంగా అనుభవించి నేను నిశ్చేతనుడనయ్యాను.

నా మనస్సు మళ్ళీ గత స్మృతిని స్మరించింది. పరిపూర్ణమైన నమ్మకం, ప్రేమలతో మేకపిల్ల ఎలా భగవాన్ ఛాతీ వద్ద ఇమిడి

పోయిందో, కోతి పిల్ల ఎలా సంతోషంగా పళ్ళికిలిస్తూంటే భగవాన్ అలానే పళ్ళికిలిస్తూ పల్లీలు ఎలా తిరిగి ఇచ్చారో, తన సూది వంటి కనులు గల తలతో భగవాన్ కలలుగన్న ప్రియనెచ్చెలి ఉడుత, తన చిన్న ఎడమ పాదంతో సున్నితంగా భగవాన్ ముక్కును గోకుతుంది.

ఇది పరమాత్మ యొక్క అంతరదృష్టి, బాహ్య దృష్టి, గ్రహణ శక్తి మసాలాలు అద్దిన ప్రేమదృష్టి. తోటలో జరిగిన పల్లీల పంపిణి.

భగవాన్ మంచం మీద నుండి లేచారు. మేము కూడా లేచి నిలబడ్డాము. మేమంతా సెలవు తీసుకోవాలని మౌనంగా ఒక అవగాహనతో బయటకు వచ్చాము.

ఇప్పటి వరకు జరిగిన సంఘటనల వలన నాలో ఒక తెలియని శాంతి, సంతోషాలు అంతరంగంలో కదలాడాయి. ఇతరుల ముఖాలలో కూడా అలానే శాంతి, సంతోషాలు తాండవిస్తున్నాయి. ఆశ్రమం గేటు వద్ద రతీలాల్, అతని సేవకుడు, వారికి ఆతిథ్యం ఇచ్చిన గృహస్థు ముగ్గురూ ఒక ఎడ్లబండి ఎక్కి వెళ్ళారు.

రతీలాల్ కదలికల్లో ఓ క్రొత్త వసంతం కనిపించింది. భగవాన్ కలలో కనబడి ఇచ్చిన మాట ఫలవంతం కాబోతున్నట్లు కనబడింది.

ఆనాటి నుండి నా జీవితంలో చాలా సంఘటనలు జరిగాయి.. నా భౌతిక పరిస్థితులు కొంతవరకు వ్యతిరేకదిశలో సాగాయి. కానీ నా ఆంతరంగిక జీవితం ఆ రోజు నుండి ఎల్లప్పుడూ ఆనందంగానే గడిచింది. తరచూ భగవాన్ మదిలో మెదులుతుంటారు. ముఖ్యంగా నేను కృంగుబాటుకు లోనైనప్పుడు.

1953లో నేను రాజ్ కోట్‌లో ఒక లాడ్జిలో ఒంటరిగా ఉన్నాను. భోజనాల హాలులో ఉన్నప్పుడు ఒక ముప్ఫై సంవత్సరాల యువకుడు వచ్చి నన్ను పలుకరించాడు...

నేను మళ్ళీ ఆ మనిషిని పరిశీలనగా చూశాను. అతడు (రతీలాల్) సన్నగా తీగలాగా ఉన్నాడు. ఆరోగ్యంగా, సంతోషంగా మంచి ముఖవర్చస్సుతో వెలిగిపోతున్నాడు. హృదయపూర్వకంగా అతనితో కరచాలనం చేశాను.

అయ్యా! భగవాన్ నాకిచ్చిన మాట ఎంతో అద్భుతంగా నిలబెట్టుకున్నారు. నన్ను చూడండి, నేను ఇప్పుడు నా కుటుంబ వ్యాపారాలను అజమాయిషీ చేస్తున్నాను.

మా నాన్నగారు పూర్తి విశ్రాంతి తీసుకుంటున్నారు. నాకు రెండు సంవత్సరాల కుమారుడున్నాడు. ఒకటి రెండు నెలల్లో నా భార్య మరో సంతానాన్ని ఇవ్వబోతున్నది.

నా మనస్సులో వెంటనే భగవాన్ రమణ మహర్షి, కోతి, మేక, ఉడుతలు గుర్తుకు వచ్చాయి. నేను భగవాన్నే ఒంటరిగా ఎప్పుడూ ఇంతవరకూ తలచుకోలేదు. ఐదు సంవత్సరాలు గడిచిపోయాయి.

నా లోదృష్టికి తరచుగా ఆ చిన్నతోట, నలుగురు నెచ్చెలులు, వారి పల్లీల పంపిణీ విందు, రతీలాల్, పార్థసారథి మార్గదర్శకులుగా ఉండి నాకు ఒక అద్భుతమైన అనుభూతిని అందించిన సంఘటనకు వారికి కృతజ్ఞతలు.

******

# శ్రీ భగవాన్ నా జీవితంలోకి ఎలా ప్రవేశించారు ?

శ్రీ తాడిమేటి సత్యనారాయణ

శ్రీ తాడిమేటి సత్యనారాయణ గారు 1938 అక్టోబర్ 31 న పశ్చిమ గోదావరి జిల్లాలోని ఆచంట అనే గ్రామంలో సీతా సుందరి, కుటుంబ శాస్త్రి దంపతులకు ప్రథమ సంతానంగా జన్మించారు. వీరికి ఇద్దరు చెల్లెళ్ళు, ఇద్దరు తమ్ముళ్ళు. వీరు మురగనారు గారు రచించిన "రమణ సన్నిధి ముఱై"ను తెలుగులో అనువాదం చేశారు. అలానే తిరువాచకం, రమణ కరుణా సాగర తరంగాలను తమిళం నుండి తెలుగులోకి అనువాదం చేశారు. అదేకాక ఎన్నో తమిళ రచనలను తెలుగులోకి అనువాదం చేసి ఇతర రమణ భక్తుల రచనలకు తోడ్పాటు అందించారు. వీరి రచనలు ఎంతోమంది రమణ భక్తుల హృదయాలను స్పృశింప చేశాయి. వారి జీవితంలోకి శ్రీ రమణులు ఎలా ప్రవేశించారో వారి మాటలలోనే తెలుసుకొందాం:

మా తండ్రి గారు ఉద్యోగరీత్యా చెన్నైకు కొద్ది దూరంలో ఉన్న రాణీపేటలో ఉండేవారు. రాణీపేట నుండి తిరువణ్ణామలైకు 3 గంటల ప్రయాణం. తిరువణ్ణామలైకి అంత దగ్గర్లో ఉన్నా అప్పట్లో భగవాన్ శ్రీ రమణ మహర్షి గురించి మా కుటుంబంలో ఎవ్వరికీ తెలియదు. వారిని గురించి వినటం కానీ, వారిని దర్శించాలన్న తపన కానీ అప్పుడు కలగలేదు. దీన్ని బట్టి అర్థమయ్యేది ఏమిటంటే భగవాన్ యొక్క అనుజ్ఞ మరియు అనుగ్రహం లేకపోతే తిరువణ్ణామలైకి రాలేము అనేది స్పష్టమౌతుంది. అందువల్ల భగవాన్ ను భౌతికంగా దర్శించలేకపోయాము. నాన్నగారు పారీ (పారీ & కో)

అనే బ్రిటీషు కంపనీలో పని చేస్తూ ఉండేవారు. జీవితం చాలా సంతోషంగా ఎటువంటి లోటు లేకుండా జరిగిపోతూ ఉండేది. చిన్నప్పుడు స్కూల్‌కు వెళ్ళటం, సాయంకాలం ఆడుకోవటం ఇలా రోజులు గడిచిపోతూ ఉన్న సమయంలో నా 13వ ఏట ఒక సంఘటన జరిగింది. నేను చదువుకొనే టేబుల్ మీద ఒక చీమ ప్రాకుతూ ఉన్నది. సహజంగా మనమేం చేస్తామంటే అలా ప్రాకుతూ ఉన్న చీమను అక్కడినుండి తీసివేస్తాము. కానీ నేను అలా చేయలేదు. దాన్నే చూస్తూ ఒక గంట సేపు గడిపాను. అప్పుడు నాలో కలిగిన భావన ఏమిటంటే 'నేను నడుస్తున్నాను, అదీ నడుస్తున్నది. నాకూ శరీరం ఉన్నది, దానికీ శరీరం ఉన్నది. నాకూ కాళ్ళు ఉన్నాయి. అలాంటప్పుడు నాకూ, దానికీ తేడా ఏమిటీ? అని అనుకొని, ఏ శక్తి అయితే ఆ చీమను నడిపిస్తూ ఉన్నదో అదే శక్తి నన్ను కూడా నడిపిస్తూ ఉన్నది అన్న అవగాహనకు వచ్చాను. అయితే నాకూ, దానికీ ఉన్న తేడా ఏమిటంటే మా శరీరాలు వేరు. ఈవేళ జపాన్ దేశస్తులు (అప్పటి రోజులలో) రెండవ ప్రపంచ యుద్ధం అయిన తరువాత చిన్న, చిన్న టాయ్స్ చేస్తున్నారు. కానీ వాళ్ళు చీమను సృష్టించగలరా? సృష్టించలేరు కదా అని నాకు అనిపించింది. ఈ విధమైన అవగాహన కలిగిన తరువాత ఏ జంతువును చూసినా, చెట్టును చూసినా దానిలోనూ, నాలోనూ ఉన్న శక్తి ఒక్కటే అనే భావన కలిగింది. ఇది జరిగిన 15 రోజులకు నాకు ఒక కల వచ్చింది. ఆ కలలో నేను చదువుకునే స్కూల్, ఆ స్కూలులో ఒక హాలులో నేను క్రింద కూర్చొని ఉన్నాను. ఒక స్వామి వారు ఎవరో పైన కూర్చున్నారు. వారెవరో నాకు తెలియదు.

వారు తెల్లటి వస్త్రాలు ధరించి ఉన్నారు. వారు ఏదో చెపుతూ ఉన్నారు. నేను వింటూ ఉన్నాను. అలా కొంతసేపటి తరువాత వారు నాతో ఇలా అన్నారు. నువ్విక్కడికి వచ్చి 10 ఏళ్లు అయిపోయింది. ఇక నువ్వు ఇంటికి వెళ్ళిపో అని అన్నారు. దాంతో నేను 10 సంవత్సరాలు మా అమ్మ, నాన్నను చూడకుండా ఎలా ఉన్నాను? అని అనిపించింది. అక్కడితో కల అయిపోయింది. ఆ తరువాత ఈ కలను గురించి తెలిసిన వారితో పంచుకొంటే వాళ్ళు ఇటువంటి కలలు చిన్న వయస్సులో వస్తూ ఉంటాయి. వాటిని పెద్దగా పట్టించుకోవద్దు అని అన్నారు. కానీ వాళ్ళిచ్చిన సమాధానం నాకు రుచించలేదు. పైన చెప్పబడిన ఈ రెండు సంఘటనలూ నా మనస్సులో చాలా తీవ్రమైన ప్రభావం చూపించాయి.

ఆ తరువాత నేను ఇంజనీరింగ్ చదివి ఉద్యోగం చేస్తున్నప్పుడు, నా 22వ ఏట మొట్టమొదట దర్శించిన మహాత్ములు కంచి పరమాచార్యుల వారు. నా స్నేహితుడు 'పరమాచార్య వారు మా ఇంటికి వచ్చారు. నువ్వు కూడా రా' అని అంటే నేను వాళ్ళ ఇంటికి వెళ్లాను. వాళ్ళింట్లో నేనొక చోట నిలుచొని ఉంటే పరమాచార్య వారు నన్ను చూశారు. ఆ తరువాత నా స్నేహితుని తండ్రిని పిలిచి నా గురించి అడిగారు పరమాచార్యవారు. అప్పుడు వారు మా అబ్బాయి స్నేహితుడు అని చెప్పటంతో నా వైపు చూశారు కానీ ఏమీ మాట్లాడలేదు. నేను కూడా పరమాచార్య వారిని ఏమీ అడుగలేదు. కానీ ఒక్కటేమిటంటే పరమాచార్య వారి దృష్టి నా మీద పడింది. అప్పుడు పరమాచార్య వారికి నమస్కారం చేయాలన్న భావన కూడా కలుగలేదు. *(సశేషం)*

# Give to the Poor

Dr K Subrahmanian

There are two things that all of us have experienced, but find difficult to explain. When we are in deep sorrow, we don't feel like eating; similarly, when we are deeply in love with someone, there seems to be no need for food. Where there is great sorrow or love, there seems to be no need for food, and yet, it is the same body. Again, when we are deeply moved, we don't have the kind of appetite that we have under normal circumstances. The body needs sustenance because of all the work that it does. But why do we feel hungry even when the body does not do a lot of work? This is because of the extraordinary activity of the mind; the various desires that we have, make us really hungry. If we have no desire of any kind, whatsoever, then even in our waking state, there will be no hunger. Hunger does not bother those who have completely eradicated their ego. Bhagavan lived on *bhiksha* for years, which consisted of three handfuls that he had around 1:00 in the afternoon. This was what he had between the age of 17 and 25, a time when most of us eat a lot because we have so many desires. At the time he was in Patala Linga, he was totally oblivious of his surroundings; nobody knows how he survived those few months until he was discovered by Seshadri Swamy and another person. Bhagavan refused to talk about it because that state would have been without comprehension.

When he was taken out of Patala Linga, he was given the *abhisekha tirtha* of Kartikiya– a combination of milk, curd, and turmeric. When this was poured into Bhagavan's mouth, he was not even conscious of it. Perhaps he swallowed it, or was made to swallow it. What we can say based on this is that where there is no desire or *sankalpa* of any kind, there is no need for the kind of food that we think we all need. Years later, when the *ashram* was established, and visitors from different parts of the world started coming, they had to be fed. In reality, Bhagavan had no need for food of the kind that we have; for the sake of his devotees, however, he had breakfast, lunch and supper with them. Everyone had the privilege of eating with a *jnani*. When he realised that people came to eat with him, he never told them that since he did not eat, they too should not eat. He ate even on *ekadesi* and *Shivaratri* so that people did not leave disappointed. That was the kind of compassion he had for everyone.

Bhagavan said that in the early years of the *ashram*, people used to offer *bhiksha*. The *bhiksha* would cost five rupees, and with it, everyone was fed. The person who offered the *bhiksha* would then request Bhagavan to accompany him for *giri pradakshina*. Bhagavan, therefore, would accompany the devotee round the hill at night, and sit on the sofa in the morning. As you all know, he never had a nap; he was available to people all the twenty-four hours. Sometimes, *bhiksha* was offered by someone or the other on three consecutive days, and therefore, Bhagavan would go around the hill three days in a row, without ever

complaining. That was his *saulabhya* or extraordinary simplicity. We must always realise that we can't live like Bhagavan for even an hour; for here was a person with no privacy even for a few minutes. Whether he was sitting in the hall, climbing the hill, or answering the call of nature, there were always people constantly surrounding him. Bhagavan never asked anyone to give him any privacy because he had no body consciousness. Bhagavan lived like this for years. In cities, we all have our bathrooms, but when we go to a village, we are embarrassed to go outside to answer the call of nature. Bhagavan did not complain about the lack of privacy. It was only much later that a few devotees, taking pity on him, built a bathroom near the *goshala*. It can still be seen in the *ashram.*

